మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

కన్నుల పండుగగా అయ్యప్ప శోభాయాత్ర

పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 25 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి కొండపైన మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అయ్యప్పస్వామి శోభాయాత్ర భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణంతో వైభవంగా సాగింది. రాంమందిర్ చౌరస్తా నుంచి పద్మావతి కాలనీలోని అయ్యప్ప కొండ వరకు జరిగిన ఈ శోభాయాత్రలో వేలాదిమంది అయ్యప్ప భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఈ శోభాయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి మార్గం మనుషుల్లో సహనం, ఆత్మనియంత్రణ, మానవత్వాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, స్వయంగా అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్, అంజద్, నాయకులు లీడర్ రఘు, తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

కిలాడీ టీచర్..

- భార్య చేతిలో మరో భర్త హతం
- ప్రియుడి మోజులో పడి భర్తను చంపిన భార్య
- అచ్చంపేటలో దారుణం

అచ్చంపేట, డిసెంబరు 25 ప్రభాతవార్త : సమాజాన్ని తీర్చిదిద్దే గురుతరమైన బాధ్యతలో ఉన్న ఉపాధ్యాయురాలు తన వక్రబుద్ధికి అడ్డొస్తున్నాడని మూడు ముళ్ళు వేసి...ఏడు అడుగులు నడిచి... కాటికి పోయేవరకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని వాగ్దానం చేసిన భర్తని తాను పెట్టుకున్న అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడనే నెపంతో ప్రియుడితో కలిసి భర్తను చంపిన సంఘటన వింటే సభ్య సమాజం తలదించుకుంటుంది. విద్యార్థులకు విద్యా బుద్ధులు చెప్పి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఉపాధ్యాయులే నీచమైన ఆలోచనలతో సమాజానికి -మిగతా4లో..

భర్త మృతుడు

భార్య నిందితురాలు

ప్రియుడు నిందితుడు

స్కూల్ బస్సు బోల్తా..

- బస్సులో 40 మందికి పైగా మరికల్ మణికంఠ కళాశాల విద్యార్థులు
- మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్ మండలం పెద్దపల్లి వద్ద ఘటన
- సహాయ చర్యల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి
- ఘటనా స్థలాన్ని సందర్శించిన కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి దరావత్

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి

మహబూబ్‌నగర్, బాలానగర్, డిసెంబరు 25 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మరికల్ మండలానికి చెందిన మణికంఠ జూనియర్ కళాశాల బాలబాలికలతో హైదరాబాదులోని జల విహార్‌కు వెళ్తున్న స్కూల్ బస్సు మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలం పెద్దయపల్లి గ్రామశివారులో ప్రమాదానికి గురైంది. ముందుగా వెళ్తున్న ఒక కారు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో, దానిని తప్పించబోయిన కాలేజ్ బస్ అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా పడింది. ఈ బస్సులో మొత్తం 40 మంది విద్యార్థులు ప్రయాణిస్తుండగా, అందులో 10 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే మహబూబ్‌నగర్ జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనను జిల్లా ఎస్పీ డి.జానకి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, బాలానగర్ ఎస్సైలు స్వయంగా సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. గాయపడిన విద్యార్థులను వెంటనే చికిత్స కోసం షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో పాటు, ప్రమాద స్థలంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా వేగంగా క్లియర్ చేయడం జరిగింది. పోలీసుల తక్షణ చర్యలు, సమర్థవంతమైన నిర్వహణ వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. విద్యార్థులను పరామర్శించిన కలెక్టర్, ఎస్పీ బాలానగర్ మండలం కేతి రెడ్డి పల్లి పెట్రోల్ పంపు వద్ద జరిగిన బస్సు బోల్తా పడిన ప్రమాదంలో గాయాల పాలైన షాద్ నగర్ బుగ్గారెడ్డి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం పరామర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వైద్యులతో మాట్లాడి వారికి చికిత్స అందించాలని కోరారు. మహబూబ్ నగర్అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్డీవో నవీన్,ఆర్‌టిఓ రఘులు దగ్గరుండి పర్యవేక్షించారు. విద్యార్థినిలకు షాద్ నగర్ పట్టణంలో గల బుగ్గారెడ్డి ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స అందించి వారికి భోజనం చేయించి పండ్లు అందించి వారి స్వస్థలాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించి వారిని పంపించడం జరిగింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని డాక్టర్లతో నిర్ధారించుకున్న తర్వాత వారిని వారి స్వస్థలాలకు పంపించినట్లు రెవెన్యూ అదరపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తెలిపారు. ఆర్‌టిఓ రఘు వారికి వాహనం ఏర్పాటు చేసి పంపించారు. బాలానగర్ మండలంలోని మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తా వద్ద సర్ఫ్ కంపెనీ సమీపంలో శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. నారాయణపేట జిల్లా మరికల్ గ్రామానికి చెందిన మణికంఠ ప్రైవేటు కళాశాల విద్యార్థులు, అదే గ్రామానికి చెందిన రిషి హైస్కూల్ - మిగతా4లో..

ఘటనా స్థలంలో ఎస్పీ జానకీ

ప్రమాదానికి గురైన కారును పక్కకు తోస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి తదితరులు

ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

సీఎం మాట్లాడే భాషేనా..

- రేవంత్ రెడ్డి భాష అసహ్యంగా ఉంది
- సర్పంచులకు సీఎం ఏం సందేశం ఇచ్చారు
- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల
- పథకానికి జాతీయ హోదా తీసుకురావాలి

మీడియా సమావేశంలో మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, డిసెంబరు 25 ప్రభాతవార్త: రాష్ట్రానికి సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ఇష్టం ఉన్నట్లు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని, ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తి అసహ్యంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పుచ్చలపల్లి సుందరయ్య,నీలం సంజీవ రెడ్డి,మర్రి చెన్నారెడ్డి,ఎన్టీఆర్,కేసీఆర్ లాంటి వాళ్ళు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నారు. కె.కేశవరావు లాంటి వాళ్ళు సీఎం రేవంత్ రెడ్డికి సలహాదారులుగా ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి బూతు శాస్త్రం మాట్లాడుతున్నారని, కేసీఆర్ తెలంగాణ తేకుండా ఉంటే రేవంత్ రెడ్డి సీఎం అయ్యేవారా.. అని ప్రశ్నించారు. జైపాల్ రెడ్డి ఇంగ్లీషులో మాట్లాడితే పదాలకు అర్థం డిక్షి నరీలో వెతుక్కునే వారని, రేవంత్ రెడ్డి మాట్లాడే బూతులు ఏ డిక్షనరీలో చూడాలని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లను రిపేర్ ఎందుకు చేయలేదని, పాత కాంట్రాక్టు సంస్థకు ఎందుకు రిపేర్ పనులు ఇవ్వలేదని ప్రశ్నించారు. గాంధీ కుటుంబంలో వారసులు రాజకీయాల్లోకి రాలేదా అని ప్రశ్నించారు. రెండు ఎంపీల -మిగతా4లో..

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

చిత్రంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి

కలిసి పని చేద్దాం

జెండా ఎగరేద్దాం

- బేషజాలు వద్దు... పార్టీ పటిష్టతనే ముద్దు
- నాలుగు అడుగులు దిగి అయినా సరే నా అన్న వాళ్ల కోసం పని చేద్దాం
- రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది
- కుటుంబ కుమ్ములాటలతో పార్టీ కూలిపోవడం ఖాయం
- డిసిసి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, డిసెంబరు 25 ప్రభాతవార్త : ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగిరేల అందరం కలిసి పని చేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేన రెడ్డి ప్రమాణ స్వీకార -మిగతా4లో..

క్రీస్తు బోధనలు ఆచరణీయం

సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలు, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 25 ప్రభాతవార్త: యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలని, అవి ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన విలువలను బోధిస్తాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని క్రిస్టియన్ పల్లిలో ఎంబి బెత్లెహాం చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రేమ, క్షమ, సేవ, త్యాగం వంటి యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. క్రిస్మస్ పండుగ మానవాళికి ఆశ, ఆనందం, పరస్పర గౌరవం అనే సందేశాన్ని అందిస్తుందని అన్నారు. అంతకుముందు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొని, ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్లు యేసుక్రీస్తు జన్మ మహత్మ్యాన్ని, ఆయన బోధనల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజే బెనహార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు శరత్, ఎం.ప్రసాద్ , అర్షద్ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రాణి రాజు, ప్రశాంత్, అంజద్ ఫాస్టర్ రేపల్లి ప్రసాద్, హేరాం, హెడ్విన్ రాజు, డానియల్, పాల్గొన్నారు. క్రీస్తు జీవితమే ఓ మహోన్నత సందశం క్రీస్తు జీవితమే సమాజానికి దిశానిర్దేశం చేసే ఓ మహోన్నత సందేశమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని కల్వరి ఎంబి చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే -మిగతా4లో..

క్రిస్మస్ వేడుకల్లో కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై

కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటం

- పార్టీలు మారిన వ్యక్తి మంత్రి వాకిటి శ్రీహరి
- కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

మక్తల్ మాజీ ఎమ్మెల్యే, చిట్టెం రామ్మోహన్ రెడ్డి

అమరచింత డిసెంబర్ 25,ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటం చేస్తుందని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, మరేడి నరేష్ రెడ్డి వెంచర్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులపై మాట్లాడినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోస్గి బహిరంగ సభలో కెసిఆర్ ను అసభ్య పాదాజలం వాడడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తగదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ -మిగతా4లో..

28 నుండి 2వరకు పెద్దదిన్నె వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

31న స్వామివారి రథోత్సవం

ఇటిక్యాల డిసెంబర్ 25, ప్రభాతవార్త; మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 28వ తేదీ నుండి జనవరి 2వ తేదీ వరకు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ జయసింహ తెలిపారు. 28న పుణ్యాహ వాచనం, రక్షాబంధనం,యాగశాల ప్రవేశం, నివేదన హారతి,29 న సుప్రభాత సేవ ద్వార తోరణం,ధ్వజ కుంభారాధనలు, కలశ స్థాపన, ధ్వజారోహణ, దేవతా హోమాలు, శ్రీవారి కళ్యాణం లఘు పూర్ణహుతి, నివేదన హారతి, తీర్థ గోష్టి, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం యాగశాల, ఇతర పూజా కార్యక్రమాలు, 30 న వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఉత్తర ద్వారం దర్శనం, సుప్రభాత సేవ. ప్రబంధ పారాయణం, ప్రభోత్సవం, ఇతర పూజలు, 31న సుప్రభాత సేవ, వేద పారాయణం, బలిహరణం, గురుపూర్ణహుతి, నివేదన హారతి, బలిహార్నణ పుష్పయాగం, రతంగ హోమం, లఘు పూర్ణహుతి, రాత్రికి స్వామివారి దివ్య మంగళ రథోత్సవం.. కొత్త ఏడాది జనవరి 1వ తేదీన సుప్రభాత సేవ, ప్రబంధ పారాయణం, చతుస్థానార్చనలు, సాయంత్రం ఇతర పూజ కార్యక్రమాల అనంతరం పారువేట ఉత్సవం. 2న గాయత్రి హోమాలు అవబృ తోత్సవం. చక్రస్నానం మహా పూర్ణహుతి..దేవతో ద్వాసనం..నివేదన హారతి. నాగావేళి తీర్థావళి. ధ్వజారోహణం. ఏకాంత సేవ నివేదన హారతి తీర్థ గోష్టి. పల ప్రధానం. మహాదాశీర్వాదం. వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెద్దలు తిన్నలో జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావాలని చైర్మన్ జయసింహ. సర్పంచ్ జి. సుజాత. పాలక మండలి సభ్యులు. భక్తులను కోరారు. అలాగే కళ్యాణోత్సవం జరిపించు దాతలు 1001 రూపాయలు ముందుగా దేవస్థాన కార్యాలయంలో చెల్లించి రసీదు పొందగలరని ,స్వామివారి బ్రహ్మోత్సవ సమయంలో ప్రత్యేకంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం చేయించు దాతలు 11 వేల 116 రూపాయలు చెల్లించాలని, అంతేకాక స్వామివారికి సమర్పించే కానుకలు దేవస్థానం హుండీలోనే వేయాలని వారు భక్తులకు వివరించారు.

ఎద్దదిన్నెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం



శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారు

స్వామివారి ఆలయ చరిత్ర

వందల సంవత్సరాల కిందట గ్రామంలో ఒక యాదవునికి కలలో శ్రీ వెంకటేశ్వర స్వామి సాక్షాత్కారమై పూజ పురస్కారములు లేక ఉన్నానని యాదవుని మందలోని గోవుల పాలన సేవిస్తున్నానని వివరించి అంతర్ధానం కాగా ఆ వృత్తాంతాన్ని యాదవ భక్తుడు కులకర్ణి కి వివరించగా యాదవునితో కలిసి కలలో కనిపించిన స్థలాన్ని పరిశీలించగా పురాతన కట్టడాలు కలిగిన కోటాలో బావి దగ్గర శిథిలావస్థకు చేరిన ఆలయ పరిసరాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహం కనిపించగా ఇందు నిమిత్తం గ్రామంలో గర్భలయాన్ని నిర్మించి స్వామిని ప్రతిష్టించాలని సంకల్పించారు. ఆలయ నిర్మాణము పూర్తి అయ్యేనాటికి ఆ యాదవ భక్తుడు పరమపదించగా సదరు భక్తుని జ్ఞాపకార్థం అతని విగ్రహాన్ని ఆలయ ముఖమంటపం పై రాతి గోడల పై చెక్కించారు. స్థల పురాణాన్ని గమనించి గద్వాల సమస్తానాదీశులు ప్రహారీ గోడలు నిర్మించి. సమస్తనాధీశులు. జాగీరుదారులు నిత్య నైమితిక సేవల నిమిత్తం మన్యం భూములను ఏర్పాటు చేశారు. ఆలయానికి విశేషంగా దక్షిణం వైపున వైకుంఠ ద్వారం ఉండగా శ్రీవారు భక్తులను రోగాల బారిన పడకుండా, మూగ జంతువులను క్రూర మృగాల బారిన పడకుండా కాపాడే వారని ఇందు నిమిత్తం శ్రీవారికి నేటికీ ఆనవాతిగా ఖడ్గం. డాలు, మీసాలు కలిగి ఉండే విధంగా అలంకరిస్తూ ఉంటారు. అలాగే తిరుమలలో మాదిరి ఆలయం చుట్టూ శ్రీవారి దివ్య మంగళ బ్రహ్మ రథోత్సవమును తిరుమలకు వెళ్లలేని నిరుపేద భక్తులు దర్శిస్తూ తరిస్తుంటారు. ఈ మధ్యకాలంలో ప్రతి మాసము విశేషంగా శ్రావణ నక్షత్రం నందు మాస కల్యాణాన్ని కూడా భక్తులు నిర్వహిస్తున్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు

దరఖాస్తులకు ఆహ్వానం

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్ డిసెంబరు 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, మైనారిటీ శాఖల గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ నుండి 9వ తరగతి ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఆసక్తిగల నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల విద్యాలయాలు విద్యార్థుల విద్యా అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకొని, మెరుగైన మౌలిక సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థుల్లో సహజ సిద్ధమైన ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి సుమారు రూ.1.70 లక్షలు ఖర్చు చేస్తూ ఈ గురుకులాలను నిర్వహిస్తోందని తెలిపారు. గురుకులాల్లో చదవడానికి ఆసక్తి గల అర్హులైన విద్యార్థులు జనవరి 21 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో గురుకులాల్లో చేరదలచిన బాలురు, బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని -మిగతా4లో..

కలెక్టర్ బాదావత్ సంతోష్

గొర్రెలు-మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ

ఉప్పునుంతల, డిసెంబరు 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ వారి ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ ఉప్పునుంతల వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన గొర్రెలు-మేకల ఉచిత నట్టల నివారణ కార్యక్రమం విజయవంతమైంది. అందులో భాగంగా మండలంలోని జప్తి సదగోడు, మొల్గర, పెద్దాపూర్ గ్రామాల్లో నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సదగోడు గ్రామ సర్పంచి భీంపకుల గెల్వమ్మ, ఉప సర్పంచ్ రాధిక, మొల్గర గ్రామ సర్పంచ్ శ్రీ పురం సులోచనమ్మ, ఉప సర్పంచ్ రమేష్, పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ వంగా సాయి బాబు, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డా.జి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నట్టల నివారణ మందుల ద్వారా గొర్రెలు, మేకల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పశుపోషకులకు ఆర్థిక లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవిఓ శ్రీను, ఓఎస్ మిరాజ్, హబీబ్, గోపాలమిత్రులు తిరుపతయ్య, అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయా గ్రామాలకు చెందిన జీవాల పెంపకందారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పెద్దాపురం, మొల్గర, సదగోడు గ్రామాలలో 3568 గొర్రెలు, మేకలకు , నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి డా. ప్రవీణ్ కుమార్ వివరించారు. ఆయా గ్రామాల నాయకులు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు, వార్డు సభ్యులు జగన్, సుమన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పెద్దాపూర్‌లో జీవాలకు సర్పంచ్ వంగా సాయిబాబా చేతుల మీదుగా నట్టల నివారణ మాత్రల పంపిణీ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉప్పునుంతల హైస్కూల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న 2009,2010 బ్యాచ్ విద్యార్థులు

ఉప్పునుంతల, డిసెంబరు 25 ప్రభాతవార్త : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2009,10 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు గురువారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు.పూర్వ విద్యార్థులు స్నేహబావ వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. తమకు విద్య నందించిన జలాభిషేకం చేసి పాదాభి వందనాలు చేశారు. అనంతరం గురువులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు విశ్రాంతి మండల విద్యాశాఖాధికారిణి అనసూయ దేవి, దామోదర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, అచ్చంపేట మండల విద్యాశాఖాధికారి జీవన్ కుమార్, హనుమంత్ రెడ్డి, నరసింహారావు, గోపాల్ రెడ్డి, రమేష్ మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలోని అనుభవాలు, గురువుల పాత్రను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు యోగ మ్యాట్లు అందించేందుకు పూర్వ విద్యార్థులు ఓ నిర్ణయానికి వచ్చారు. పూర్వ విద్యార్థులు అప్పోజు రవికుమార్, గంజి మార్కండేయ, చింత గాళ్ళ ప్రశాంత్, ఆంజనేయులు గౌడ్, ఆంజనేయులు, వీరభద్రుడు, వెంకటేష్, కురుమయ్య, శోభ,సరిత, శ్రీనివాస్, సురేష్, వెంకటేష్ లు పాల్గొన్నారు. అదేవిధంగా గురువుల ఆశీస్సులు పొంది పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంతో విద్యార్థులుగురువుల మధ్య అనుబంధాన్ని మరింత బలపరచినని భవిష్యత్తులో ఇలాంటి సమ్మేళనాలు మరెన్నో నిర్వహించుకోవాలని ఆకాంక్షి ంచారు.

చాగాపురంలో 9వ వార్డు మెంబర్‌కు రాజీనామా

ఎంపీడీవోకు రాజీనామాను సమర్పించిన నూతన సర్పంచ్ సావిత్రమ్మ

ఇటిక్యాల డిసెంబర్ 25, ప్రభాతవార్త; మండల పరిధిలోని చాగాపురం గ్రామంలో ఈనెల 17వ తేదీన మూడవ విడత లో సర్పంచ్. వార్డు మెంబర్లకు ఎన్నికలు జరిగాయి. అయితే 9వ వార్డు నుండి బుస్కిలి సావిత్రమ్మ వార్డ్ మెంబర్గా పోటీ చేసింది. అలాగే గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కూడా 2 నామినేషన్లు వేసి బరిలో నిలిచి ఎన్నికల ఫలితాల అనంతరం 9 వ వార్డు మెంబర్ గా, చాగపురం పంచాయతీ సర్పంచ్ గా గెలుపొందింది. దీంతో 15 రోజుల్లోగా ఒక వ్యక్తికి 2 పలువులు ఉండరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉండటంతో బుధవారం 9వ వార్డ్ మెంబర్ స్థానానికి సర్పంచ్ గా గెలిచిన బుస్కిలి సావిత్రమ్మ తన వార్డ్ మెంబర్ స్థానానికి రాజీనామాను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహి యుద్దీన్ కు రాజీనామా సమర్పించినట్లు వారు తెలిపారు. వార్డ్ మెంబర్ ఇచ్చిన రాజీనామా పత్రాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో తెలిపారు. అయితే చాగపురం పంచాయతీలోని 9వ వార్డు స్థానానికి రాజీనామా చేయడంతో ఆస్థానం కాళీ అవుతుండగా ఎన్నికల కమిషన్ 6 నెలల్లోగా ఈ వార్డుకు ఎన్నికలు జరగనున్నాయి.

రైతు మృతిపై వదంతులు వ్యాపింప చేయకండి

గద్వాల డిసెంబర్ 25, ప్రభాతవార్త: జిల్లాలోని మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామం రైతు వేదిక వద్ద బుధవారం మధ్యాహ్నం ఉండవల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన రైతు జమ్మన్న వృద్ధాప్య, రక్తపోటు కారణంగా అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందితే దీనిపై పలు వదంతులను వ్యాపింపచేయడం తగదని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని మీడియాల్లో రైతు మృతిపై వచ్చిన వార్తలపై కలెక్టర్ స్పందిస్తూ జమ్మన్న పండించిన 23 క్వింటాళ్లతో పాటు ఆయన బంధువు రఘు 120 క్వింటాళ్ల మొక్కజొన్నను తీసుకొని ఈ నెల 20న మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి అతని బంధువు రఘు తీసుకువచ్చారన్నారు. మొక్కజొన్న తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కేంద్రం సమీపంలోనే ఎండబెట్టడం జరిగిందన్నారు. మొక్కజొన్న తేమ 14 శాతం ఉన్నప్పుడు ఈనెల 23న కేంద్రం ఇన్చార్జి కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు తర్వాత మొక్కజొన్న ధర చెల్లింపు కోసం బయోమెట్రిక్ లో వేలిముద్ర వివరాలు ఇవ్వాలని కేంద్రం నిర్వాహకులు రఘుకు తెలియజేశారన్నారు. దాంతో రఘు ఈనెల 24న బొంకూరు గ్రామం నుంచి జమ్మన్నను వెంటబెట్టుకొని కలుకుంట్ల గ్రామానికి మధ్యాహ్నం చేరుకున్నారన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద జమ్మన్న ఒక గంట సేపు మాత్రమే ఉండడం జరిగిందని, కానీ మీడియాలో జమ్మన్న నాలుగు రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉండాల్సి వచ్చిందనే వార్తల్లో వాస్తవం లేదన్నారు. బుధవారం బొంకూరు నుంచి కలుకుంట్ల రైతు వేదిక వద్దకు రాగానే జమ్మన్నకు అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి గుండెపోటు రావడంతో మృతి చెందడం జరిగిందన్నారు. వెంటనే మృతుడి బంధువులు అంబులెన్స్ పిలిపించి జమ్మన్న మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించారన్నారు. జమ్మన్నకు రక్తపోటు ఉండడంతో కొంతకాలంగా చికిత్స తీసుకుంటూ మందులు వాడుతున్నట్లు తెలిసిందని కలెక్టర్ తెలిపారు. జమ్మన్న మృతిపై పలు మీడియాలో వచ్చిన సమాచారం సరైనది కాదని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

బెనహర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే, టీజీఎంఎఫ్సీ చైర్మన్ కొత్వాల్, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

బెనహర్ కుటుంబ సభ్యులతో కలిసి సంబురాలు

మహబూబ్‌నగర్, డిసెంబరు 25 ప్రభాతవార్త: సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ కాలనీలోని తన నివాసంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పాల్గొని బెనహర్ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ. క్షమ, సేవ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మతాలకతీతంగా పండుగలను కలిసి జరుపుకోవడమే సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తుందని అన్నారు. పాస్టర్ ఏసుపాదం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, జహీర్ అఖ్తర్. ఏపీ.మిథున్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, మధుసూదన్ రెడ్డి, శేఖర్ నాయక్, సీబీ శ్రీపూజిత , బి.సన్నీ రాజ్, కవిత , శోభన్, గ్రేస్, ఆనంద్, రామకృష్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

బెనహర్ కుటుంబ సభ్యులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

వాజ్‌పేయి స్ఫూర్తితో పనిచేస్తాం : బిజెపి నేతల వెల్లడి

ఆత్మకూర్ డిసెంబర్ 25, ప్రభాతవార్త: ఉమ్మడి ఆత్మకూరు మండలంలో మాజీ ప్రధాని దివంగత నాయకులు అటల్ బిహారీ వాజ్‌పేయి స్ఫూర్తితో కలిసి పనిచేసేందుకు బిజెపి కార్యకర్తలు అంతా సంసిద్ధంగా ఉండాలని ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్ ఆత్మకూరు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అశ్విని కుమార్ తదితరులు వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకుర్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలు వేసి బీజేపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో రెండు ఉపసర్పంచ్‌లను, 20 వార్డు మెంబర్లను దక్కించుకున్న బిజెపి నాయకులు, కార్యకర్తలు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సైతం విజయ డంకా మోగించేందుకు కంకణ బద్ధులై పని చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ కేంద్ర ప్రభుత్వం గ్రామస్థాయి ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను సవివరంగా వివరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో, రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో పార్టీ సత్తా చార్ట్ ఎందుకు కంకణ భక్తులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.అనంతరం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వాజ్పేయి జయంతిని పురస్కరించుకొని రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, స్థానిక బిజెపి నాయకులు దేవరపల్లి ఆంజనేయులు, ఆత్మకూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు సురేష్, సీనియర్ నాయకులు బాలకృష్ణ, బోరెల్లి రాము, తమ్మలి విజయ్, వెంకటేష్ ఆత్మకూరు మండల ప్రధాన బిజెపి కార్యదర్శి ఎల్లన్న, ఎద్దుల రాజు తదితరులతో పాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వాసుపత్రిలో పాలు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

నూతనంగా ఎన్నికైన బిజెపి ప్రజా ప్రతినిధులను సన్మానిస్తున్న బిజెపి సీనియర్ నాయకులు

లీతీ చర్చ్‌లో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పండుగ

వాక్యోపదేశం చేసిన రెవరెండ్ మోజస్

ప్రత్యేక పాటలతో అలరించిన,యువకులు, మహిళలు

కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి

నాగర్‌కర్నూల్, డిసెంబరు 25 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ఎంబి చర్చిలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకులీతీ చర్చ్‌లో ప్రత్యేక పాటలతో, క్రిస్టమస్ సందేశంతో ఘనంగా క్రిస్మస్ పండుగను నిర్వహించుకున్నారు. క్రిస్టమస్ వాక్యోపదేశాన్ని అందించడానికి కర్నూలు ప్రాంతం నుండి రెవరెండ్ మోజస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు వారి పుట్టుక చరిత్రను సృష్టించిందని, ఈ విశ్వాన్ని కదిలించిందని, దేవుడు ఆత్మ స్వరూపి అని, దేవుడు శరీరధారి అని, ప్రభువైన ఏసుక్రీస్తు వారు దేవాది దేవునికి, మానవాళికి మధ్యవర్తి అని అన్నారు. దేవుడు ఆత్మ స్వరూపి, త్రియేక దేవుడు, అద్వితీయుడని అన్నారు. దేవుని జననం మానవజాతికి గర్వకారణమైన జననం, శాశ్వత ఉనికి గల జననం, దైవిక జననం అని అన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ క్రైస్తవులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. అదేవిధంగా దేవుని కృప వచ్చే క్రిస్టమస్ పండుగ వరకు అందరిపై ఉండాలని,దేవుడు అందరిని చల్లగా చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం క్రిస్టమస్ కేక్ కట్ చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబి చైర్మన్ పి.సంపత్ కుమార్, సెక్రటరీ విజయకుమార్, కార్యవర్గ సభ్యులు, నాగర్కర్నూల్ డీఎస్పీ పుర్రి. శ్రీనివాస్ క్రైస్తవులు సుమారు 500 మంది పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

గద్వాల, డిసెంబర్ 25, ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని ఎం.బీ చర్చిలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.నిస్సహాయుల పట్ల కరుణ, అవధులులేని త్యాగం, శాంతియుత జీవనం, క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నతమైన సందేశాలు క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నే నడిపిస్తాయనీ అన్నారు.ఏసుప్రభు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర రైతాంగం, గద్వాల రైతులు, ప్రజలు వ్యాపారస్తులు,విద్యా, వైద్య,అన్ని రంగాలలో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వుండాలన ప్రభువుని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌బాబర్,మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీను ముదిరాజ్, నరహరి గౌడ్, నాయకులు రాధాకృష్ణా రెడ్డి, మధు, మోబిన్ అన్వర్, మన్యం,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏ మతము మనిషిని విడదీయదు

అంతా సమానులే జూపల్లి అరుణ్

వీపనగండ్ల డిసెంబర్ 25, ప్రభాతవార్త; ఏ మతము మనిషిని విడదీయదు మనుషులంతా సమానమే అని చెప్పేదే దైవభక్తి అని కాంగ్రెస్ నాయకులు జూపల్లి అరుణ్ అన్నారు. గురువారం నాడు క్రిస్మస్ వేడుకల సందర్భంగా వీపనగండ్ల మండలంలో ఆయన పాల్గొన్నారు. ఆ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి భక్తులతో ఆయన స్నేహపూరకమైనటువంటి వాతావరణాన్ని కల్పించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేడుకల ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ ఏ మతమైనా ప్రజలను సమాన అవకాశాలు వచ్చే విధంగా కృషి చేయడమే దాని గొప్పతనం అని దేవుడు అనేవాడు అందరికీ సమానమే అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల గ్రామ సర్పంచ్ మీసాల పార్వతమ్మ, ఉపసర్పంచ్ మధుగని బాలపీరు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నక్క విష్ణు, రవీందర్ రెడ్డి ,మహేష్ నాయుడు, బాలచందర్, గోపి, భరత్ కుమార్ రెడ్డి, బసవరాజ్ గౌడు, బి. యాదయ్య ,వెంకట్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఉప్పునుంతల, డిసెంబరు 25 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఎంబి చర్చ్‌లో గురు వారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బేతాన్ని ఎంబి చర్చ్ పాస్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మానవజాతి పాపాల రక్షణ కొరకు, మానవజాతి నుంచి తప్పించడానికి వచ్చిన దేవుడు ఒక్కడే అని ఆ దేవుడు భూలోకానికి రావడమే క్రిస్మస్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బేతాన్ని ఎంబి చర్చ్ పాస్టర్ ప్రశాంత్, క్రైస్తవ సంఘం నాయకులు బెంజిమెన్ నిరంజన్, మార్క్ బొల్లె చిన్న రాములు, బాల్ రాం,లింగ స్వామి, ముత్యాలు, నిరంజన్, కొండల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జూపల్లి అరుణ్, కాంగ్రెస్ కార్యకర్తలు

ఉప్పునుంతల ఎంబి చర్చ్‌లో ప్రత్యేక ప్రార్థనలు

వాజ్ పేయికి ఘన నివాళ్లు అర్పించిన అయ్యపు రెడ్డి

గద్వాల డిసెంబర్ 25, ప్రభాతవార్త: అజాత శత్రువు,ఆదర్శ నాయకుడు, భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి సుపరిపాలన ఉత్సవాల సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు , జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సంగాల అయ్యపు రెడ్డి ఘన నివాళ్ళు అర్పించారు. బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గడ్డమీది రాజశేఖర్ రెడ్డి తో కలిసి గురువారం గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలో అయ్యపు రెడ్డి కార్యాలయంలో మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి చిత్ర పటానికి పూల మాల వేసి 101వ, జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యపు రెడ్డి మాట్లాడుతూభారతదేశంలో సుపరిపాలనకు మార్గదర్శనం చేసిన వ్యక్తి వాజ్పేయి అని అన్నారు.ఆయన ఐదేళ్లపాటు ప్రధానమంత్రిగా కొనసాగిన తొలి కాంగ్రెసేతర రాజకీయవేత ప్రజా సంక్షేమంపై శ్రద్ధ దేశభద్రతపై రాజీలేని విధానంతో పాటు సంస్కరణల విషయంలో పూర్తి నిబద్ధతతో దేశాన్ని పాలించారనీ ఆయన అన్నారు. సంకీర్ణ ప్రభుత్వాని నడుపుతూనే వివిధ రంగాలలో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు దేశఅభివృద్ధికి బాటలు వేశాయనీ, వాజ్పేయి హయాంలో అంతర్జాతీయ ఒత్తిడులను లెక్కచేయకుండా భారతదేశం అణు పరీక్షలను నిర్వహించిందన్నారు.ఇప్పుడు మన గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా అటల్ బిహారీ వాజ్పేయి బాటలోనే నడుస్తూ సుపరిపాలనను సంస్కరణల ద్వారా ఆచరణలో చూపిస్తున్నారనీ అన్నారు. స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయి అనేక రంగాలలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారనీ , సర్వ శిక్ష అభియాన్ నదుల అనుసంధానం, రహదారుల నిర్మాణం పారదర్శక పాలన ప్రజలకు సమర్థవంతమైన సేవలను అందించడం వంటి కార్యక్రమాల ద్వారా అటల్ జీ దేశ ప్రజల మన్ననలు పొందారు అని కొనియాడారు.గడ్డమీది రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అటల్ జీ గొప్ప దార్శనికుడు, దేశభక్తుడు, అపూర్వమైన మానవతావాది అని అన్నారు. ఆయన ఒక గొప్ప వక్త, కవి పరిపాలనా దక్షుడనీ, అటల్ బీహార్ వాజ్పేయి 1939లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంలో చేరటం ఆయన జీవితాన్ని ప్రభావితం చేసిన మలుపు 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని కొద్ది రోజులపాటు జైలు శిక్ష అనుభవించారనీ, వాజ్పేయి గొప్ప సాహిత్యకారుడనీ, పాత్రికేయుడు, "రాష్ట్ర ధర్మ" మన హిందీ పత్రికకు సంపాదకత్వం వహించారనీ ఆయన అన్నారు. స్వదేశీ విరాట్ పత్రికలో పని చేశారనీ, 1947లో ఆయన ఆర్ఎస్ఎస్ ప్రచారక బాధ్యతలు స్వీకరించారనీ, 1980లో భారతీయ జనతా పార్టీ అవతరించిన తర్వాత భారతీయ జనతా పార్టీ తొలి అఖిలభారత అధ్యక్షులుగా వాజ్పేయి ఎన్నికయ్యారనీ అన్నారు.1999 లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించి వాజ్పేయి ప్రభుత్వాని ఏర్పాటు చేసి దేశానికి సుస్థిరమైన పాలన అందించారనీ, మొట్టమొదటిసారిగా గ్రామీణ భారత అభివృద్ధిని కేంద్రంగా పెట్టుకుని "ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన"అనే బృహత్తరమైన పథకాన్ని అమల్లోకి తీసుకొచ్చారనీ, ప్రస్తుతం మన భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కూడా "వికాసితాభారత్ 2047" నాటికి ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా ఎదగాలనే లక్ష్యాన్ని వాజ్పేయి నుంచి ప్రేరణ పొందారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా మాజీ కౌన్సిల్ మెంబర్ కందూరి కృష్ణకాంత్, సీనియర్ నాయకులు అడ్వకేట్ రాజశేఖర్ రెడ్డి, యువ మోర్చా నాయకులు మహేష్ నాయుడు,శరత్, పరుశురాం,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న బీజేపీ నాయకులు

గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సర్పంచులు

వీపనగండ్ల డిసెంబర్ 25, ప్రభాతవార్త; గ్రామ సర్పంచులుగా బాధ్యతలు తీసుకున్న వెంబడే తమ గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు కొర్లకుంట సర్పంచ్ శ్రీదేవి తమ గ్రామంలోని వాటర్ ప్లాంట్ ను రిపేరింగ్ చేయించి గ్రామస్తులకు తాగునీరు సరఫరా అందించగా తూముకుంట తండా సర్పంచ్ గోపాల్ నాయక్ తమ గ్రామం నుండి తూముకుంట రోడ్డు ఇరువైపులా ఉన్న కంపతారు చెట్లను తొలగించారు. అదేవిధంగా తూముకుంట గ్రామ సర్పంచ్ పలుస రామన్ గౌడ్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామంలో నెలకొన్న సమస్యలను దృష్టి సారించారు. ముఖ్యంగా తూముకుంట రైతు వేదిక నుంచి వల్లభాపూర్ కు వెళ్లే ప్రధాన రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. అంతేకాక ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనపడకపోవడంతో పలుమార్లు ప్రమాదాలు కూడా చోటుచేసుకున్నాయని దీనితో సమస్యను గుర్తించిన సర్పంచ్ పలుస రామన్ గౌడ్ గురువారం జెసిబి తో రోడ్లకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించటం మొదలుపెట్టారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కంపచెట్లను తొలగిస్తుండటంపై వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో మంచినీటి సౌకర్యం,పాఠశాలలో నెలకొన్న సమస్యలు, మురుగు కాలువ నిర్మాణం వంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందని సర్పంచ్ రామన్ గౌడ్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిన్న రాంబాబు నాయకులు మోలాలి చిన్నపాగా, మంగ దొడ్డి తిరుపతయ్య, శేఖర్ యాదవ్, మీసాల వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

కంపతార్ చెట్లను తొలగింపుకు శ్రీకారం చుట్టిన తూముకుంట సర్పంచి రామన్ గౌడ్

శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి

తిమ్మప్ప స్వామిని దర్శనం చేసుకుంటున్న న్యాయమూర్తి

మల్దకల్ డిసెంబర్ 25, ప్రభాతవార్త ; వనపర్తి ప్రిన్సిపల్ సబ్ కోర్టు జడ్జి కళా అర్చన గురువారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలినికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమం

మక్తల్‌లో ఉమ్మడి జిల్లా సైక్లింగ్ స్పీడ్ పోటీలు

జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం

మక్తల్ టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ నిర్వహణ కార్యదర్శి ఏ. ఉషారాణి, నారాయణపేట జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వాహణ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 27న శనివారం ఉదయం 10 గంటలకు మక్తల్ ఎల్లమ్మ కుంట, కొత్త గార్లపల్లి రోడ్డులో, ఉమ్మడి మహబూబ్‌నగర్(నాగర్‌కర్నూల్, వనపర్తి,గద్వాల్, నారాయణపేట్, మహబూబ్‌నగర్ జిల్లా) జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ 14, 17 సంవత్సరాలలోపు బాల బాలికలకు(బాలికలకు 5 కిలోమీటర్లు, బాలురకు 10 కిలోమీటర్లు) సైకిలింగ్ రోడ్డు స్పీడ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్ సెక్రెటరీ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సైకిల్ పోటీలలో పాల్గొను బాలబాలికలు బోనఫైడ్, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, గత సంవత్సరం మార్కుల మెమో, స్వంత సైకిల్, క్రీడ దుస్తులతో, జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ సెక్రెటరీ బి.గోపాలం కు రిపోర్టు చేయాలని ఆయన తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని ఈనెల 28 నుండి 30 వరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు పంపుతామని ఆయన తెలిపారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురు పాల్గొనాలి. 14 సంవత్సరాల లోపు బాల బాలికలు 01.101.12 తర్వాత, 17 సంవత్సరాలలోపు బాలబాలికలు 01.01.2009 తర్వాత జన్మించిన వారు అర్హులు. మిగతా వివరాలకు 77 02 71 31 39 బి.గోపాలం రిటైర్డ్ పిఈటిని సంప్రదించాలని ఓ ప్రకటనలో తెలియజేశారు.

ఆలయ అర్చకుని పై దాడి

దాడి సంఘటనపై వివరాలు సేకరిస్తున్న డిఎస్‌పి



దాడి సంఘటనపై నిరసన తెలుపుతున్న పూజారి సురేష్

బిజినేపల్లి, డిసెంబరు25 ప్రభాతవార్త: పాలెం అభయాంజనేయ స్వామి ఆలయ పూజారి సురేష్‌శర్మ పై అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వరరెడ్డి దాడికి పాల్పడినట్లు అర్చకుడు ఆరోపించారు. నిత్య పూజలో భాగంగా గురువారం ఉదయం పూజలు నిర్వహిస్తుండగా ఆలయ స్థలదాత అయిన వెంకటేశ్వరరెడ్డి అర్చకునితో వాదనకు దిగిచేయి చేసుకున్నట్లు పూజారి సురేష్ వివరించారు. దాడి సంఘటనపై తోటి పూజారులతో పాటు, గ్రామస్తులతో రోడ్డుపై బైఠాయించే ప్రయత్నం చేశారు. వివరాలు తెలుసుకున్న పోలీసులు, నాగర్ కర్నూల్ డిఎస్పీ బుర్రి శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని విషయం కాస్త పెద్దది కాకుండా సర్ది చెప్పారు. జరిగిన సంఘటనపై పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడతామని సూచించారు. అర్చకులు పై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నాగర్ కర్నూల్ ధూప దీప నైవేద్య పథకం అర్చక సంఘం అధ్యక్షులు జే చంద్రశేఖర్,బ్రాహ్మణ సంఘ నాయకులు,పరశురామ్ సేవా సంస్థ ప్రతిధులు హరికృష్ణ,మురళీధర్ రావు,తదితరులు కోరారు.

ధన్వాడ కంచుకోటలో అర్ధరాత్రి దొంగతనం

చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

ధన్వాడ, డిసెంబరు 25 ప్రభాతవార్త: ధన్వాడ మండలం కంచుకోట గ్రామంలో అర్ధరాత్రి దొంగతనం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కావలి నరేష్ అనే వ్యక్తి నివాసంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు చొరబడి దోపిడీకి పాల్పడ్డారు.ఇంట్లో భద్రపరిచిన ఎనిమిది గ్రాముల బంగారం, రూ.15,000 నగదు, అలాగే పది తులాల వెండి గొలుసులను దొంగలు దోచుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. ఉదయం ఇంటివారు లేచి చూసేసరికి ఇంట్లోని వస్తువులు చెల్లాచెదురుగా ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ ఘటనతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తూ, రాత్రి వేళల్లో పోలీస్ గస్తీ పెంచాలని కోరుతున్నారు.

యువకుడి ఆత్మహత్య

ధన్వాడ, డిసెంబరు 25ప్రభాతవార్త: ధన్వాడ గ్రామానికి చెందిన పులిమామిడి చింతమల్ల భాస్కర్ (25) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో విషాదాన్ని నింపింది. భాస్కర్ ఆరు సంవత్సరాల క్రితం ప్రేమవివాహం చేసుకోగా, కుటుంబ పోషణ కోసం ఖమ్మం జిల్లాలో గొర్ల కాపరిగా పని చేసేవాడు. మూడు నెలలు ఖమ్మంలో పని చేసి, పది రోజుల పాటు స్వగ్రామమైన ధన్వాడకు వచ్చి కుటుంబంతో గడిపి తిరిగి వెళ్లే విధంగా జీవనం సాగించేవాడు.ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య తరచూ కుటుంబ సమస్యలపై విభేదాలు చోటు చేసుకున్నట్లు సమాచారం. రెండు రోజుల క్రితం దంపతుల మధ్య జరిగిన గొడవ అనంతరం భార్య తన పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ ఘటనతో భాస్కర్ తీవ్ర మనోవేదనకు గురైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నిన్న సాయంత్రం సుమారు ఏడు గంటల సమయంలో భాస్కర్ తన నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.భాస్కర్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

చికిత్స పొందుతున్న సంతోష్‌రెడ్డి

మక్తల్ టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త: మక్తల్ పట్టణం బస్టాండ్ సమీపంలో ద్విచక్ర వాహనం ఢీకొని వాహనదారుడు బాబా, పాదాచారుడు సంతోష్ రెడ్డిలకు తీవ్ర గాయాల పాలయ్యారు. కాగా గాయాల పాలైన సంతోష్ రెడ్డిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

రైలు క్రిందపడి వ్యక్తి మృతి

మక్తల్ టౌన్, డిసెంబరు 25 ప్రభాతవార్త : జక్లేర్ గ్రామానికి చెందిన కురువ మల్లేష్ (41)గత కొన్నిరోజులుగా మానసికంగా కృంగిపోతూ వ్యక్తి జీవితం పై విరక్తి చెంది మానసిక క్షోభతో ఎదురుగా వస్తున్న రైలు పట్టాలపై పడుకొని తన ప్రాణాన్ని కోల్పోయాడు. కుర్వచిన్న మల్లేష్ కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నట్లు సమాచారం. మృతి పట్ల రైల్వే పోలీసు సిబ్బంది విచారణ చేపట్టారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి

వంగూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త : వంగూరు మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ జన్మదినం సందర్భంగా వంగూరు మండల అధ్యక్షులు గున్న ఆనంద్ రెడ్డి మండల నాయకుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రొక్రాన్ లో అణు పరీక్షలు జరిపి కార్గిల్లో ఘన విజయం సాధించి పేదల ప్రజల కోసం అంత్యోదయ పథకం తెచ్చి పల్లె పట్టణాలకు రహదారులు వేసి రాజనీతిజ్ఞుడైన సుపరి పాలనందించి పార్లమెంట్‌కే వన్నె తెచ్చి జనం గుండెల్లో నిలిచిన అణువణువునా దేశభక్తి తన తనువు మనసు సర్వం భరతమాతకే అంకితం చేసిన త్యాగశీలి, అజాతశత్రువు తన మాటతో మంత్రముగ్ధుల్ని చేసిన మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు నెల్లూరు రమేష్, నాయకులు వెంకటస్వామి, జగన్మోహన్ రెడ్డి, నరేష్, అంజి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయి జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

వీధి కుక్కలకు వింత రోగాలు

■ పిల్లలు, వృద్ధులకు ప్రమాదం

రోగాల బారిన పడి వీధి కుక్కలు

దేవరకద్ర, డిసెంబరు25 ప్రభాతవార్త: కౌకుంట్ల మండలంలో వీధి కుక్కలకు సోకుతున్న చర్మవ్యాధులతో ప్రమాదం పొంచి ఉంది. గత ఆరు నెలలుగా వీధి కుక్కలకు కొత్తరోగం అంటుకుంది. కుక్క ఒంటిపై బొచ్చు ఊడిపోవడం, దద్దుర్లు రావడం, చిన్నచిన్న పుండ్లు ఏర్పడుతున్నాయి. ఈ వ్యాధి ఒకదాని నుంచి మరొకటి వ్యాపిస్తుంది. వీటిలో చాలా కుక్కలకు ప్యారా సైట్ ఇన్ఫ్లి స్టేషన్ వ్యాధి బారిన పడ్డాయి.

పిల్లలు, వృద్ధులకు ప్రమాదం: మా ఊరిలో చాలా రోజులుగా కుక్కల శరీరం మీద ఉన్న బొచ్చు ఊడిపోవడం, దద్దుర్లు రావడం, రాలిపోయిన చోట పురుగులు ఉంటున్నాయి. ఆ కుక్కలను చూస్తే భయం వేస్తుంది. అవి నివాసాల్లోకి రావడంతో పిల్లలకు, ముసలోళ్లకు, అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది.

కుక్కలకు వ్యాధి నివారణ కోసం చర్యలు తీసుకోండి..

సాంబశివుడు కౌకుంట్ల

కౌకుంట్ల మండలంలో కుక్కల బెడద ఎక్కువైంది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైరా విహారం చేస్తున్నాయి. చిన్న పెద్ద తేడా లేకుండా అందరి పై దాడి చేస్తున్నాయి. గతంలో ఆయా గ్రామాలలో కుక్కలను బంధించి, అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టడం వంటివి చేపట్టేవారు. ప్రస్తుతం అలాంటి చర్యలు తీసుకోకపో వడంతో కుక్కల సంతతి సైతం పెరిగిపోయింది. కొన్నిచోట వాకింగ్‌కు వెళ్లేవారు కుక్కలబారిన పడి గాయాల పాలవుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు పశువైద్యాధికారులకు సమాచారం ఇచ్చి, సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

శబరిమల యాత్రకు జడ్చర్ల స్వాములు

శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

స్వాములతో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త: జడ్చర్ల నియోజకవర్గం నుంచి ఇరుముడులతో శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములకు శబరిమల దేవస్థాన ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు కూచకుల్ల రాజేష్‌రెడ్డికి ఆలయ సిబ్బంది ప్రత్యేక స్వాగతం తెలియ జేశారు.అనంతరం శబరిమలలో అయ్యప్ప స్వామిని దర్శించు కున్న జడ్చర్ల శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డి గారు, జడ్చర్ల నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప స్వామిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా నిరంతరం సేవ చేయడానికి దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు, యాత్రికులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శబరిమలలో అనిరుధ్‌రెడ్డి, రాజేంద్రరెడ్డి

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

కేక్ కట్‌చేస్తున్న ప్రజాప్రతినిధులు

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

యేసుక్రీస్తు బోధనలు ఆరాధనతో మార్మోగిన చర్చిలు

హిత బోధ చేసిన ఆయా చర్చిల పాస్టర్లు

కల్వకుర్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త : కల్వకుర్తి పట్టణంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంబి వార్కిటిన్ మెమోరియల్ చర్చి తో పాటు ఆయా చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంబి వర్కంటిన్ మెమోరియల్ చర్చి లో ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యేసు ప్రభువును కోలుస్తు భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు చర్చిలకు వెళ్లి కేక్‌కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఏసుక్రిస్తు అనుగ్రహంతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు ఆంజనేయులు, రమేష్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు, సంతుయాదవ్, ఎంబి సంఘం చర్చి చైర్మన్ జోవాన్న విల్సన్, స్టీవెన్‌సన్, రామస్వామి, జగదీష్, కృష్ణమూర్తి, వింజమూరు రాజు, ప్రేమ్ కుమార్, నేరటి రవి, జ్యోతి ప్రసాద్, నందు, చింటూ, బొల్లె రాజు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఘనంగా డిసిసి అధ్యక్షులు రాజీవ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

రాజీవ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

గద్వాల డిసెంబర్ 25, ప్రభాతవార్త: జోగుళాంబ గద్వాల జిల్లాకు నూతనంగ ఎన్నుకోబడిన డి సి సి అధ్యక్షుడు మలిచేటి రాజీవ్ రెడ్డి అధ్యక్షత ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం గురువారం నిర్వహించగా ముఖ్యతిదులుగా ఎం ఎల్ సి బల్మూరి వెంకట్‌రెడ్డి, మహబూబ్ నగర్ డిసిసి అధ్యక్షులు, సంజీవరెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రెటరీ మిధున్ రెడ్డిలు హాజరయ్యారు. డిసిసి అధ్యక్షుడుగా ప్రమాణ స్వీకార అనంతరం గద్వాల పట్టణంలోనీ ప్రధాన రహదారులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ నాకు కాంగ్రెస్ పార్టీ ఏ పదవి ఇచ్చిన చిత్తశుద్ధితో పనిచేశానని, ఇప్పుడు మన గద్వాల జిల్లా డిసిసి పదవిని కట్టబెట్టి మరింత బాధ్యతను పెంచారని ఆయన అన్నారు. మన జిల్లాలో ఎప్పుడు ఎవరికి ఏ అవసరం వచ్చినా ముందుండి పని చేస్తానని, కాంగ్రెస్ పార్టీ నాయకులను కలుపుకొని గద్వాల్ జిల్లానిఅభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమక్షంలో జిల్లా కేంద్రం లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు మహిళలు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొని రాజీవ్‌రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

కన్నుల పండగగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

స్వామివారికి అభిషేకం చేస్తున్న స్వాములు

పడిపూజలో పాల్గొన్న స్వాములు

దేవరకద్ర, డిసెంబరు 25 ప్రభాతవార్త: దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో గురువారం హరిహర సుతుడు శ్రీఅయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని గురువారం గురు స్వాములు కరణంరాజు,బాలరాజు ఆధ్వర్యంలో కాలనీ వాసులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగాస్వాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పడిపూజ అనేది అయ్యప్ప దీక్షలో ముఖ్య మైన భాగం. ఇది 18 మెట్ల కు ప్రతికగా ఉంటుంది. కామం, క్రోదం, లోభం, మదం, సూచిస్తాయి. ఈ పూజ చేయడం ద్వారా ఆత్మ శుద్ధి పాపాలుతొలగిపోవడం కోరికలు నెరవేరడం మనసులో ప్రశాంతత లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. ఇందులో మంత్రాలు, దీపారాధన, నామ జపాలు,నైవేద్య సమర్పణలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఈ పూజా కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు పాల్గొని, భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామిని కీర్తించు పాటలు పాడుతూ నృత్యం చేస్తూ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దేవరకద్ర మున్సిపాలిటీలోని అంబేద్కర్ కాలనీ మొత్తం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,అయ్యప్ప స్వాములు భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

జగత్‌పల్లిలో నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ పెంటన్న యాదవ్

పెద్దమందడి, డిసెంబరు 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని జగత్ పల్లి బలిజపల్లి గ్రామాలలో గురువారం పశువైద్య ఆధ్వర్యంలో ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని జగత్‌పల్లి గ్రామంలోని స్థానిక సర్పంచ్ పెంటయ్య యాదవ్ ప్రారంభించారు. అదేవిధంగా బల్గేపల్లి గ్రామంలోని ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు మేకలకు గొర్రెలకు ఉచిత నటల నివారణ మందు ఇవ్వడం జరిగిందని పశు వైద్య అధికారి శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలోని గొర్రెల కాపరి మేకలకు గొర్రెలకు మందులను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ పెంటన్న యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలోని వైద్య సిబ్బంది గోపాలమిత్ర సభ్యులు రాఘవేందర్ రెడ్డి, గొర్రెల కాపరులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి బోర్ పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు

పెద్దమందడి, డిసెంబరు 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని మణిగిల్ల గ్రామంలో వెంకన్న చెరువు వెనుక గల మంచి నీటి బోరు పైపు లైన్ లీకేజీ సమస్యను పరిశీలించి మరమ్మతులు గ్రామ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. గ్రామంలోని త్రాగునీటి మంచినీటి పైప్ లైన్ లీకేజీ పనులను మరమ్మత్తు చేపట్టారు. గ్రామ ప్రజలకు త్రాగునీరు కోసం కృషి చేస్తామన్నారు. గ్రామ ప్రజలు సహకారం ఉంటే గ్రామ అభివృద్ధి చేస్తామన్నారు. ఇక నుండి గ్రామంలో గ్రామ సమస్యలను గుర్తించే అభివృద్ధికి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంచర మోని రాములు, మద్దిరాల రామ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బోయిన్ కృష్ణ, ప్రేమ్ కుమార్, గణేష్, గొల్ల సోమయ్య, ఆనంద్ రెడ్డి, బంధి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డా.మురళీధర్ రావుకు ఎమ్మెల్యే యెన్నం పరామర్శ

డా. మురళీధర్‌రావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్, డిసెంబరు 25 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ దసరా ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు డా. మురళీధర్ రావు సతీమణి అరుణ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి గురువారం నగరంలోని వేంకటేశ్వర కాలనీలోని డా. మురళీధర్‌రావు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

ఉచిత స్కాలర్షిప్‌ను సద్వినియోగం చేసుకోండి

■ తహసీల్దార్ రాధాకృష్ణ

రాజాపూర్,డిసెంబరు 25 ప్రభాతవార్త: మండల పరిధిలో గల ఆయా పాఠశాలలో చదివే విద్యార్థులకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఉచిత స్కాలర్ షిప్ (10వ తరగతిలోపు వారికి మాత్రమే) విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ రాధాకృష్ణ పేర్కొన్నారు. కుల ఆదాయ ధ్రువపత్రాలకై అప్లికేషన్స్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆయన సూచించారు. మండల విద్యాధికారి ద్వారా పత్రాలు మాకు అందుతే ఎలాంటి ఖర్చులు ఉండవని ఈ సందర్భంగా తహసిల్దార్ రాధాకృష్ణ అన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రమణమ్మ

చిన్న చింతకుంట,డిసెంబరు25 ప్రభాతవార్త: మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని నెల్లికొండి గ్రామంలో ఎం.బి గిల్గాల్ సంఘం చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. కాగా దివంగత మక్తల్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన సతీమణి, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి చైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి గ్రామంలోని పేదలకు పి.రమణమ్మ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెవరెండ్ సుధాకర్ పాస్టర్ చైర్మెన్ కే. ప్రేమయ్య, సంఘ కమిటీ వారు అందరూ పాల్గొనడం జరిగింది.

నీటి సమస్యకు పరిష్కారం

మోటారు ప్రారంభిస్తున్న నూతన సర్పంచ్ అంకు నారమ్మ

వంగూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త: వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో ఎంతో కాలంగా నీటి సమస్యగా ఉన్నా ఒకటవ వార్డులో, రెండవ వార్డ్‌లో కొత్త మోటార్ ఏర్పాటు చేసి కాలనీ వాసుల దాహర్తి తీర్చడంజరిగిందని నూతన సర్పంచ్ అంకు నారమ్మ తెలిపారు. పోల్కంపల్లి గ్రామంలో ప్రజల సంక్షే మం కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానని, గ్రామంలో ఏ సమస్య వచ్చిన పార్టీలకు అతీతంగా పరిష్కారం చేసుకుందాం అని, ఎన్నికల సమయంలోనే రాజకీయ పార్టీలుగా విడిపోతామని ఆ తర్వాత అందరం కలిపి గ్రామ అభివృద్ధి లో పాలుపంచుకుందామని సర్పంచ్ అంకు నారమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అంకు సురేందర్ , భాస్కర్ రెడ్డి, బూదురు సాయన్న, అంకు ఎల్లయ్య, పెద్ద జంగయ్య, తాడెం రవి, బత్తుల వెంకటయ్య యాదవ్, శీను యాదవ్, నరేందర్‌గౌడ్,రవీందర్,నిజాముద్దీన్,అంకు సత్యమయ్య, కేశ మోని సాయికుమార్, ఆంజనేయులు, చాన్ పలాక్, కేశ మోని బాలస్వామిగౌడ్, లింగం మల్లయ్య, మెకానిక్ నాగరాజు, నరేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కోతుల దాడిలో బాలికకు తీవ్ర గాయాలు

అయిజ డిసెంబర్ 25, ప్రభాతవార్త: పట్టణంలోని 3 వార్డు ఎస్సీ కాలనీలో గురువారం ఓ చిన్నారిపై కోతులు దాడి చేసిన సంఘటన జరిగింది. కాలనీవాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా పెద్దపాడుకు చెందిన అనిల్, మేరీ వారి కుమార్తె అన్షు తో అయిజలో జరిగే క్రిస్మస్ వేడుకలకు వచ్చారు. అందరూ క్రిస్మస్ వేడుకల్లో నిమగ్నమై ఉండగా ఇంటిముందు ఆడుకుంటున్న బాలికపై కోతులమంద ఒక్కసారిగాదాడి చేసింది. దీంతో చిన్నారి తలపై రక్త గాయం అయింది. ఆ పరిసరాల్లో ఉన్నవారు కోతులను అక్కడి నుంచి చదరగొట్టారు. అనంతరం కుటుంబ సభ్యులు చిన్నారిని స్థానిక ప్రభుత్వ హాస్పత్రికి తరలించి సికిత్స చేయించారు. పండుగ పూట బాలికపై కోతులు దాడి చేయడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఇటీవల పట్టణంల

కిలాడీ టీచర్..

మొదటి పేజీ తరువాయి భాగం..

మచ్చ తెస్తూ దారుణానికి ఒడిగట్టారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కట్టుకున్న భర్తనే కడతేర్చారు. అచ్చంపేట పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో నివాసం ఉండే లక్ష్మణ్ నాయక్, పద్మ భార్యా భర్తలు. పద్మ ఇటీవలే 2024 డీఎస్సీలో ఎంపికై, ఉప్పునుంతల మండలం బట్టుకాడిపల్లి తండా పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తోంది. ఈ క్రమంలో తాడూరు పాఠశాలలో పనిచేస్తున్న రాత్లావత్ గోపి అనే ఉపాధ్యాయుడితో పద్మకు వివాహేతర సంబంధం ఏర్పరచుకుంది. వీరి అక్రమ సంబంధానికి భర్త లక్ష్మణ్ అడ్డుగా ఉన్నాడని భావించి, ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని ఇద్దరూ కలిసి తీసుకున్న పథకం ప్రకారం గత నెల 24న రాత్రి గాఢ నిద్రలో ఉన్న లక్ష్మణ్ నాయక్ ముక్కు, నోటిపై గుడ్డతో గట్టిగా నొక్కి ఊపిరాడకుండా చేసి దారుణంగా హత్య చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మరునాడు ఉదయం ఏమీ తెలియనట్లు పద్మ పాఠశాలకు వెళ్లి, అక్కడి నుంచి ఇంటి యజమానికి ఫోన్ చేసి హైడ్రామా ఆడి, తన భర్త ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, తనకు భయంగా ఉందని నమ్మించే ప్రయత్నం చేసి, తీరా ఇంటికి వచ్చి చూస్తే భర్తచనిపోయి ఉన్నాడని అందరినీ నమ్మించేందుకు ప్రయత్నించింది. అయితే లక్ష్మణ్ మృతిపై అనుమానం వచ్చిన అతని తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తమదైన శైలిలో విచారించగా, వివాహేతర సంబంధం వల్లే హత్య చేశామని నిందితులు ఒప్పుకున్నారు. దీంతో పద్మ, గోపిలను అరెస్ట్ చేసి సిఐ నాగరాజు ఆధ్వర్యంలో రిమాండుకు తరలించారు. ఇలా ఎక్కడో ఒకచోట ఈ మధ్యకాలంలో అక్రమ సంబంధాలు పెట్టుకున్న భార్యలు తమకు అడ్డొస్తున్నారని ఆలోచనతో భర్తలను ప్రియుడితో కలిసి హత్య చేస్తున్న సంఘటనలు ఇంకా ఎన్ని చూడాల్సి ఉందో.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

క్రైస్తవ సోదరీ సోదరులతో ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి భాగం..

మాట్లాడుతూ, యేసుక్రీస్తు ప్రభువు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగం, సేవ వంటి సార్వత్రిక విలువలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితాల్లో ఆచరించినప్పుడే సమాజంలో నిజమైన శాంతి, ఐక్యత, మానవత్వం నెలకొంటాయని తెలిపారు. ప్రపంచంలో శాంతి వెల్లివిరియాలంటే యేసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. యేసు దయాక రుణలతో మహబూబ్‌నగర్ ప్రజలంతా సుఖసంతోషాలతో, సిరిసంపదలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన విందును ఎమ్మెల్యే భక్తులకు వడ్డించారు.

సీఎం మాట్లాడే భాషేనా..

మొదటి పేజీ తరువాయి భాగం..

నుంచి బీజేపీ దేశంలో అధికారంలో ఉందని, నాలుగు వేల గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీకి సర్పంచులు ఉన్నారని, బిఆర్ఎస్ ఎట్లా ఖతం అవుతుందో చెప్పాలన్నారు. ఆంధ్రా వాళ్లకు ఆస్తులు సంపాదించుకునే అవకాశం కేసీఆర్ కల్పించారని, కేసీఆర్ హయాంలో ఆంధ్రా ప్రాంతం వాళ్ళు బాగుపడ్డారని పేర్కొన్నారు. భూమి ఉన్నంత వరకు బిఆర్ఎస్ ఉంటుందని, కేసీఆర్ మూడవ సారి సీఎం అవుతారని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి పాలమూరు, రంగారెడ్డికి జాతీయ హోదా తీసుకురావాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్లతో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, జైపాల్ యాదవ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్ తదితరులు ఉన్నారు.

టిఆర్ఎస్ చేసిన అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటం

ఫోటోను విలేకరులకు చూయిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఆనవాళ్లు లేకుండా చేస్తాననడం హాస్యాస్పదమని తెలంగాణ రాష్ట్రంలో 2029 లో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలే భూస్థాపితం చేస్తారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసిన అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. మక్తల్ నియోజకవర్గంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి, డాక్టర్ వాకిటి శ్రీహరి అన్న తమ్ముళ్లు, అనుచరులు భూ కబ్జాలు, పర్సంటేజీలు దోచుకుంటున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు, డాక్టర్ వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో మొదటినుండి ఉన్నానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన ప్రజారాజ్యం, టిఆర్ఎస్ పార్టీ పార్టీలు మారారని డాక్టర్ వాకిటి శ్రీహరి గులాబీ కండువా కప్పుకున్న ఫోటోను మాజీ ఎమ్మెల్యే కిట్టెన్ రామ్మోహన్ రెడ్డి విలేకరులకు చూపించారు. జూరాల ప్రాజెక్టు నుండి అక్రమంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిని తరలిస్తున్న పట్టించుకోని వాకిటి శ్రీహరినీతులు చెప్పడం మానుకోవాలనిఆయన సూచించారు. అలాగే అమరచింత మండలంలో ధర్మాపూర్, నందిమల్ల, మస్తీపూర్ గ్రామాలకు రోడ్లు టిఆర్ఎస్ హాయములోనే నిధులు మంజూరయని ఆయన తెలిపారు. అలాగే రేషన్ కార్డు లేని పేదలకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఆరు లక్షల 50,000 రేషన్ కార్డులు పంపిణీ చేశామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ నాయకుల పై విమర్శలు మానుకోవాలని లేనిచో టిఆర్ఎస్ నాయకులు, ప్రజలుతగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మారేడి నరేష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు మండల అధ్యక్షులు, రవి కుమార్ యాదవ్, టిఆర్ఎస్పార్టీ అమరచింత మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ అమరచింతమండలం ఉపాధ్యక్షులు, జింకరవి, రాఘవేంద్ర, మస్తీపూర్ సర్పంచ్, శివుడు, టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి శివ యాదవ్, సోన్, దిలీప్, షంషీర్, మాజీ కౌన్సిలర్, బి ఎస్ రాజకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి

పెద్దమందడి, డిసెంబరు25 ప్రభాత వార్త: పెద్దమందడి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు ముప్పూరు చెన్నయ్య ఆధ్వర్యంలో గురువారం అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దమందడి గ్రామంలో జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు ఈ.మహేష్, జి.శంకర్, ట్రాక్టర్ శంకర్, కల్లూరు శ్రీనివా సులు, డి.విటల్ రెడ్డి ఇతర గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమం లో పాల్గొన్న బంధుమిత్రులందరికీ శుభాభినందనలు తెలిపారు.

బ్యాంకు గ్యారంటీ సమర్పించాలి

- మిల్లర్లకు అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశం
- గండీడ్, హన్వాడ మండలాల్లో పర్యటన రైస్ మిల్లులు, పీహెచ్‌సీలు, కస్తూబా పాఠశాలలో తనిఖీ

రైస్ మిల్లును తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 25 ప్రభాతవార్త: ఖరీఫ్ 2025 26 సీజన్‌కు ధాన్యం దిగుమతి చేసుకున్న మిల్లర్ లు పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల ప్రకారం బ్యాంకు గ్యారంటీ పౌర సరఫరాల సంస్థ డిఎంకు సమర్పించాలనిరెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. గురువారం గండీడ్ మండలంలో గల ఆర్‌విఆర్ శ్రీనివాస, హన్వాడ మండలంలో లక్ష్మీ బాలాజీ రైస్ మిల్లును తనిఖీ చేశారు. పెండింగ్ బ్యాంక్ గ్యారంటీ సమర్పించాలని రైస్‌మిల్లు యాజమాన్యాలను ఆదేశించారు. బ్యాంకు గ్యారంటీలు తీసుకోవడంలో ఎన్పోర్స్మెంట్ డిటి ప్రత్యేక శ్రద్ధ వహించి డిసెంబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రబీ 2024 25 నాన్ ఎఫ్ఆర్ కె,ఎఫ్ఆర్‌కె రా,ఎఫ్ ఆర్ కే బాయిల్డ్ సిఎంఆర్ డెలివరీ విషయంలో రైసుమిల్లర్లు రెండు షిఫ్టులు మిల్లులు నడిపించి వారికి కేటాయించిన ఏసీకేలు త్వరగా పూర్తి చేయాలని, ఈ విషయం పై జిల్లా కలెక్టర్ ప్రతివారం సమీక్ష చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఏసికేలుపంపించే విధంగా రైస్‌మిల్లర్లు చర్యలుతీసుకోవాలని ఆదేశిం చారు. అలాగే గండీడ్ మండల కేంద్రం, హన్వాడ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలనను ఆకస్మిక తనిఖీ చేశారు. రోజువారి అధికా రుల అటెండెన్స్ తనిఖీ చేయగా ఎవరు అందుబాటులో లేకపోవడంతో అక్కడి నుండిషోకాజ్ నోటీసు జారీ చేసి వివరణ జిల్లా కలెక్టర్‌కు స్వయం గా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పై రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నర్సుని డాక్టర్ లేరా అని అడిగితే గురువారం సెలవు అని చెప్పారు. అత్యవసర మగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుక్కకాటుకు, పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్లు ఉన్నాయా, రోగులు ఏ విధమైన చికిత్స కోసం వస్తున్నారని అక్కడ ఉన్న సిబ్బందిని వాకబు చేశారు. గండీడ్ మండలం వెన్నచేడు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో గన్ని బ్యాగులులేవని రైతులు, నిర్వాహకులు చెప్పడంతో మాట్లాడి వారికి త్వరగా గన్ని బ్యాగులు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని పౌర సరఫరాల డిఎంని ఆదేశించారు. ధాన్యాన్ని తూకం వేసి రైతులవివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగాపూర్తి చేసి రైతులకుడబ్బులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ధాన్యం సేకరణ పూర్తి చేసుకున్న కేంద్రాల పూర్తి వివరాలు పౌర సరఫరాల సంస్థ డిఎం.కార్యాలయంలో అందచేయాలని అన్నారు. ప్రతిరోజూ రైతులు ధాన్యం తీసుకు వచ్చేలాగ్రామంలో చాటింపు చేయాలని అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో గల కేంద్రీయ కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు భోజన సదుపాయాలు ఎలా ఉన్నాయి? ఉపాధ్యాయులు పాఠాలు ఏ విధంగా బోధిస్తున్నారు? అని విద్యార్థినిలను అడిగారు. చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే బంగారు భవిష్యత్తుకు బాటలు ఏర్పాటు చేసుకుంటారని సూచించారు ప్రతిరోజు చదవడంలో ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోగలరని, పదవ తరగతి విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా చదువుపై శ్రద్ధ వహించి పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించి జిల్లాని ప్రథమ స్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను, విద్యార్థినిలను కోరారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

క్రిస్మస్ వేడుకల్లో ఎపి మిథున్‌రెడ్డి

మహబూబ్‌నగర్, డిసెంబరు25 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి చర్చిల వద్ద ప్రత్యేక ప్రార్థన నిర్వహించి యేసును ప్రార్థించారు. మహబూబ్ నగర్ పట్టణంలోని ఎంబిసి చర్చ్‌లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజాపూర్, డిసెంబరు 25 ప్రభాతవార్త: కులమతాలకు అతీతంగా మానవతా ప్రేమకు నీదర్శనమే క్రిస్మస్ పండుగ గొప్పదనం అని రెవ॥ వి. ప్రకాష్ పాస్టర్ అన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని రాజపూర్ మండలంలోని ఇదిగినిపల్లిలో గత 35 సంవత్సరాలుగా దిగ్విజయంగా దేవుని పరిచర్యలో కొనసాగుతున్నటువంటి యెరూషలేము యంబి సంఘంలోనీ 196 ప్రపంచ దేశాలలో జరుపుకునే పండుగ క్రిస్మస్ ఒకటే అని పాస్టర్ పేర్కొన్నారు. అనంతరం ఇదిగానిపల్లి నూతన సర్పంచ్ జవాజి గణేష్ యాదవ్‌ను సంఘ కాపరి సంఘ వైస్ చైర్మన్ శాలువాతో సన్మానించారు. అనంతరం సంఘంలో ఉన్న సభ్యులతో వార్డ్ సభ్యులను మాజీ సర్పంచ్‌ను శాలువాలతో సన్మానించి సంఘంలో సభ్యులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి పలువురికి తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, వార్డ్ మెంబర్లు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లింగాల, డిసెంబరు 25 ప్రభాతవార్త: లింగాల మండల కేంద్రంలోని క్రిస్మస్ పండగ వేడుకలు భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ పండగ వేడుకలు అత్యంత వైభవంగా పలు చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండగ వాతావరణంలో కళకళాలాడింది. లింగాలలో వివిధ చర్చిలో నిర్వహించిన పండగ వేడుకలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ పుజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య పాల్గొని శాంతి, ప్రేమ, సోదరభావం సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేలా సూచించారు. క్రిస్మస్ పండగ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.

సంఘ సభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ప్రజాప్రతినిధులు

లింగాల: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఈశ్వరమ్మ బుడ్డయ్య

కలిసి పని చేద్దాం జెండా ఎగరేద్దాం

మొదటి పేజీ తరువాయి భాగం..

కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆయనకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు నూతన డిసిసి కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి ఇందిరాపార్క్, రాజీవ్ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకున్న వారు మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావుతో కలిసి డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆప్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మాత్యులు వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని,

డిసిసి అధ్యక్షుడిని శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే

అలాంటి అంపశయ్యపై ఉన్న పార్టీ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గానికి ఎలాంటి లబ్ధి చేకూరాదని కేవలం కమిషన్ల కోసం పనులు చేసి అర్ధాంతరంగా వదిలిపెట్టిన నాయకులు నేడు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి మేం నీరు తెచ్చిన మేం నీరు తెచ్చినం అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున వనపర్తి నియోజకవర్గంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరిని గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతయిందో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు, పెద్దలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి భాగం..

సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్ వరకు ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు నాణ్యమైన విద్య అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని సాంఘిక, గిరిజన, బీసీ, సాధారణ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు, అలాగే 6వ నుండి 9వ తరగతి వరకు ఖాళీల భర్తీకి కూడా దరఖాస్తులు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఫిబ్రవరి 22న రాష్ట్రవ్యాప్తంగా రాత పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. టిజిసెట్.సిజిజి. జిఓవి.ఇన్, డబ్ల్యుబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌జిడబ్ల్యుఆర్ ఈఐఎస్.తెలంగాణ.జిఓవి.ఇన్, వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.

స్కూల్ బస్సు బోల్తా..

మొదటి పేజీ తరువాయి భాగం..

బస్సులో హైదరాబాద్‌లోని జలవిహార్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ముందుగా వెళ్తున్న వాహనాన్ని తప్పించబోయే క్రమంలో డ్రైవర్ అదుపు తప్పడంతో బస్సు రోడ్డుపై బోల్తా పడింది. బస్సులో మొత్తం 47 మంది విద్యార్థులు ఉండగా, పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్వల్పంగా గాయపడిన ఆరుగురు విద్యార్థులను వెంటనే షాద్ నగర్ బుగ్గారెడ్డి తరలించి చికిత్స అందించారు.

సహాయక చర్యలో మంత్రి వాకిటి..

స్కూల్ బస్సు బోల్తా పడిన సమయంలో వనపర్తి పర్యటన కు వెళ్తున్న

ఘటనా స్థలిలో మంత్రి వాకిటి శ్రీహరి

ఘటనా స్థలంలో ఎస్పీ

రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి తన కాన్వాయ్‌ను ఆపి బస్సు దగ్గరికి వెళ్లారు. ప్రమాద స్థలంలో ఆక్సిడెంట్ అయిన కార్‌ను మంత్రి స్వయంగా పక్కకు తోశారు. బోల్తా పడ్డ బస్సును క్రేన్ సాయంతో పక్కకు తీయించారు. హైదరాబాద్ వెళ్లే రహదారి పై భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో మంత్రి స్వయంగా ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు. గాయపడ్డ విద్యార్థుల దగ్గరికి వెళ్లి వారిని పరామర్శించారు. ప్రమాదానికి గురై భయ భ్రాంతులకు లోనైన విద్యార్థులకు మంత్రి ధైర్యం చెప్పారు. ఈ ప్రమాదం లో గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని షాద్‌నగర్ డాక్టర్ లకు ఫోన్ చేసి చెప్పారు. విద్యార్థులకు దగ్గరుండి అన్ని చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి స్వయంగా ట్రాఫిక్ క్లియర్ చేసి విద్యార్థులకు ధైర్యాన్ని ఇవ్వడంతో అటుగా వెళుతున్న ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

వాజపేయికి ఘన నివాళి

వాజ్ పేయి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

జడ్చర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త: జడ్చర్ల పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో దేశ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జన్మదిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలతో నివాళులర్పించారు. దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేశారు. వాజ్ పాయ్ అధికారంలో ఉన్నప్పుడు పాకిస్తాన్‌తో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారత దేశం విజయం సాధించడంలో ఆయన కీలక పాత్ర వహించారని, అలాగే భారతీయ జనతా పార్టీని పార్లమెంటులో రెండు స్థానాల నుండి ఈరోజు దేశం మొత్తంలో బిజెపి అధికారంలోకి రావడానికి ఆయన చాలా కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలను రాబోయే తరాలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో బిజెపికిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బుక్క నవీన్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకట్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు పిట్టల నరేష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, గౌరీ శంకర్, శివారెడ్డి, గొల్లపల్లినవీన్, ఈశ్వర్, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయిజ డిసెంబర్ 25, ప్రభాతవార్త; మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పేయి 101వ జయంతి వేడుకలు గురువారం బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు జయంతి వేడుకలు సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు యస్. రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లంపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి తో పాటు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, విచ్చేసి, ఈ కార్యక్రమానికి రిబ్బన్ కర్ట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పట్టణంలో ప్రతీ ఏటా అటల్ బిహారి వాజ్ పేయి జయంతి సందర్భంగా మేధా రక్తదానం శిబిరం నిర్వహించడం చాలా సంతోషమని, ఈ రక్తదాన శిబిరంలో చాలామంది రక్తదానం చేయడం చాలా సంతోషమని ఆయన కొనియాడారు. ఈ రక్తదాన శిబిరంలో 150 యూనిట్ల రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు టి రామాంజనేయులు, కేకే రెడ్డి, కల రమాదేవి, దేవదాసు, నరసింహ, బీమ్సేన్ రావు నాగేశ్వర్ రెడ్డి, సుధాకర్ యాదవ్, వివిధ మండలాల అధ్యక్షులు కంభంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణ, జగదీశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, మురళి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి తహీర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త: ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని భూనీడ్ గ్రామంలో మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతిని పురస్కరించుకొని పార్టీలకు అతీతంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు వాజ్‌పేయి చేసిన కృషి ఎనలేనిదని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొత్తపల్లి మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మహిపాల్ గౌడ్, హన్మంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పంతులు రాము, శ్రీనివాస్, నర్సిములు తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అలాగే గ్రామ యువత పెద్ద సంఖ్యలో హాజరై వాజ్‌పేయి సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

వంగూరు, డిసెంబరు 25 ప్రభాతవార్త : వంగూరు మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ జన్మదినం సందర్భంగా వంగూరు మండల అధ్యక్షులు గున్న ఆనంద్ రెడ్డి మండల నాయకుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రొక్రాన్ లో అణు పరీక్షలు జరిపి కార్గిల్లో ఘన విజయం సాధించి పేదల ప్రజల కోసం అంత్యోదయ పథకం తెచ్చి పల్లె పట్టణాలకు రహదారులు వేసి రాజనీ తిజ్ఞుడైన సుపరి పాలనందించి పార్లమెంట్‌కే వన్నె తెచ్చి జనం గుండెల్లో నిలిచిన అణువణువునా దేశభక్తి తన తనువు మనసు సర్వం భరతమాతకే అంకితం చేసిన త్యాగశీలి, అజాతశత్రువు తన మాటతో మంత్రముగ్ధుల్ని చేసిన మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు నెల్లూరు రమేష్, నాయకులు వెంకటస్వామి, జగన్మోహన్ రెడ్డి, నరేష్, అంజి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

IN